# TET_JULY_2024_ 2A _SOCIAL_EM&TM
# 19.10.2024_Morning_Session-1

1. ‘Berkeley study on development’ is an example of
   1. Longitudinal approach
   2. Observation method
   3. Cross sectional approach
   4. Experimental method

   ‘బర్కలీ పెరుగుదల అధ్యయనం’ దీనికి ఉదాహరణ
   1. దీర్ఘకాల ఉపగమం
   2. పరిశీలన పద్ధతి
   3. పరిచ్ఛేదన ఉపగమం
   4. ప్రయోగ పద్ధతి

2. The person who stated “Maturity shows the gene potential of an individual, the changes occur according to the predetermined plan” is
   1. Gesell
   2. Anderson
   3. Hurlock
   4. Craig

   “పరిపక్వత జీవి జన్యు పటిష్టాన్ని తెలుపుతుంది, ముందుగా నిర్ణయించబడిన ప్రణాళికబద్ధంగా మార్పులు జరుగుతాయి” అని పేర్కొన్న వారు
   1. గెస్సెల్
   2. అండర్సన్
   3. హర్లాక్
   4. క్రైగ్

3. This among the following is not a principle of development

1. Development is cumulative
2. Development is measurable
3. Development is the product of interaction
4. Development is a continuous process

క్రింది వానిలో వికాస నియమం కానిది

1. వికాసం సంచితమైనది
2. వికాసంను మాపనం చేయవచ్చు
3. వికాసం ఒక పరస్పర చర్య
4. వికాసం అవిచ్ఛిన్నంగా సాగును

4. Incorrect pair among the following

1. Dugdale – Juke's family
2. Pearson – Research on the foster child
3. Developmental milestones – Havighurst
4. W.C. Bagly – Educational determinism

క్రింది వానిలో సరికాని జత

1. డగ్‌డెల్ - జ్యూక్ కుటుంబం
2. పియర్సన్ - పెంపుడు శిశువుపై పరిశోధన
3. వికాస మైళ్ళురాళ్ళు - హావిగ్ హార్ట్స్
4. W.C. బాగ్లే - ఎడ్యుకేషనల్ డిటర్మినిజమ్

5. According to psychologists 'Early childhood' is

   1. Exploratory age
   2. Troublesome age
   3. Sloppy age
   4. Play age

   మనో విజ్ఞాన శాస్త్రవేత్తల ప్రకారం 'పూర్వ బాల్య దశ'

   1. అన్వేషణ వయస్సు
   2. సమస్యాత్మక వయస్సు
   3. సోమరి వయస్సు
   4. క్రీడా వయస్సు

6. The level to which morality is assessed in terms of physical and corporal punishment

   1. conventional Morality
   2. Post conventional Morality
   3. Upper conventional Morality
   4. Pre-conventional Morality

   నైతికతను భౌతిక, శారీరక శిక్షపరంగా అంచనా వేసే స్థాయి

   1. సాంప్రదాయ స్థాయి
   2. ఉత్తర సాంప్రదాయ స్థాయి
   3. ఉన్నత సాంప్రదాయ స్థాయి
   4. పూర్వ సాంప్రదాయ స్థాయి

7. The meaning of 'cognito'

1. Intellect
2. Knowledge
3. Perception
4. Learning

'Cognito' అనగా అర్థం

1. బుద్ధి
2. జ్ఞానం
3. ప్రత్యక్షం
4. అభ్యసనం

8. Binet-simon intelligence test is

1. Individual Test
2. Group Test
3. Nonverbal Test
4. Performance Test

బినే-సైమన్ ప్రజ్ఞా పరీక్ష

1. వైయక్తిక పరీక్ష
2. సామూహిక పరీక్ష
3. అశాబ్దిక పరీక్ష
4. నిష్పాదన పరీక్ష

9. “Helen Keller, who suffered from disability became great writer and poet”. This comes under this defense mechanism

1. Identification
2. Fantasy
3. Compensation
4. Sublimation

“అవిటితనంతో బాధపడే హెల్లెన్ కెల్లర్ గొప్ప రచయితగా, కవయిత్రిగా రాణించింది”. ఇది ఈ రక్షకతంత్రం కిందకి వస్తుంది

1. తాదాత్మీకరణం
2. స్వైర కల్పన
3. పరిహారం
4. ఉదాత్తీకరణం

10. The psychosexual development stage in which Identification and Internalization are formed

1. Latency Stage
2. Genital Stage
3. Phallic Stage
4. Anal Stage

తాదాత్మీకరణం, అంతరీకరణం అనే ప్రక్రియ ఏర్పడే మనోలైంగిక వికాస దశ

1. గుప్త దశ
2. జననాంగ దశ
3. శిశ్న దశ
4. ఆసన దశ

11. The effect of proficiency in Telugu language on learning swimming is

1. Positive transfer
2. Negative transfer
3. Zero transfer
4. Bilateral transfer

తెలుగు భాషలో ప్రావీణ్యత, ఈత నేర్చుకోవడం పై చూపే ప్రభావం

1. అనుకూల బదలాయింపు
2. ప్రతికూల బదలాయింపు
3. శూన్య బదలాయింపు
4. ద్వి పార్శ్వ బదలాయింపు

12. The author of the book 'Inquiry into Human faculty and its development'

1. Ebbibnghous
2. Galton
3. Garrett
4. Woodworth

'Inquiry into Human faculty and its development' గ్రంథ రచయిత

1. ఎబ్బింగ్ హౌస్
2. గాల్టన్
3. గారెట్
4. ఉడ్‌వర్త్

13. The following is formed depending on the level of desire of a person

1. Readiness
2. Maturity
3. Experiences
4. Achievement motivation

వ్యక్తిలో కాంక్షాస్థాయిని బట్టి ఏర్పడేది

1. సంసిద్ధత
2. పరిపక్వత
3. అనుభవాలు
4. సాధనా ప్రేరణ

14. The concept related to circle and square is

1. Concept of space
2. Concept of number
3. Concept of shape
4. Concept of time

వృత్తం, చతురస్రం గురించి ఏర్పడే భావన

1. స్థల భావన
2. సంఖ్యా భావన
3. ఆకార భావన
4. సమయ భావన

15. The IQ of Idiots is
    1. Less than 20
    2. 30 - 50
    3. 50 - 70
    4. 60 - 90

మూఢుల ప్రజ్ఞాలబ్ధి

1. 20 కన్నా తక్కువ
2. 30 - 50
3. 50 - 70
4. 60 - 70

16. As time passes
    1. Forgetfulness decreases, Retention increases
    2. Retention decreases, Learning time increases
    3. Forgetfulness decreases, Learning time decreases
    4. Retention rate decreases, forgetfulness increases

కాలం గడిచే కొద్దీ

1. విస్మృతి తగ్గుతుంది, ధారణ పెరుగుతుంది
2. ధారణ తగ్గుతుంది, అభ్యసించే కాలం పెరుగుతుంది
3. విస్మృతి తగ్గుతుంది, అభ్యసన కాలం తగ్గుతుంది
4. ధారణ శాతం తగ్గుతుంది, విస్మృతి పెరుగుతుంది

17. According to Maslow, 'to form emotional relationship with others' is this type of need

1. Love and belongingness need
2. Self actualization need
3. Safety need
4. Physiological need

మాస్లో ప్రకారం, 'ఇతరులతో భావోద్రేక సంబంధాలను ఏర్పరచుకోవాలనుకోవడం' అనేది ఈ రకమైన అవసరం

1. ప్రేమ వాత్సల్య సంబంధిత అవసరం
2. ఆత్మసాఫల్య అవసరం
3. రక్షణ భద్రత అవసరం
4. శారీరక అవసరం

18. The third level of classical conditioning

1. Food + Ringing bell → secretion of saliva
2. Food → secretion of saliva
3. Ringing bell → secretion of saliva
4. Ringing bell → food → secretion of saliva

శాస్త్రీయ నిబంధనంలో 3వ దశ

1. ఆహారం + గంటశబ్దం ⟶ లాలాజలం స్రవించడం
2. ఆహారం ⟶ లాలాజలం స్రవించడం
3. గంట శబ్దం ⟶ లాలాజలం స్రవించడం
4. గంట శబ్దం ⟶ ఆహారం ⟶ లాలాజలం స్రవించడం

19. The theory of conditioning that associated responses and stimuli is

1. Classical conditioning
2. Trail and error learning
3. Insightful learning
4. operant conditioning

ప్రతిస్పందనలు , ఉద్దీపనం మధ్య సంసర్గం ఏర్పడే నిబంధన సిద్ధాంతం

1. శాస్త్రీయ నిబంధన
2. యత్నదోష - అభ్యసనం
3. అంతర దృష్టి - అభ్యసనం
4. కార్య సాధక నిబంధన

20. The person who explained the figure – ground relationship is

1. Rubin
2. N.L. Munn
3. Peterson
4. Gates

ఆకృతి - క్షేత్ర సంబంధాన్ని వివరించిన వారు

1. రూబిన్
2. ఎన్.ఎల్. మన్
3. పీటర్సన్
4. గేట్స్

21. The Author of the book 'pagatikala'

1. Gijubhai
2. A.S. Neil
3. Makarenko
4. Montessori

'పగటికల' పుస్తక రచయిత

1. గీజుభాయి
2. ఏ.ఎస్. నీల్
3. మకరెంకో
4. మాంటిస్సోరీ

22. Rahim wants to participate in drawing competition. He also wants to participate in singing competition. But, both the competitions are being conducted at the same time. The conflict he face here is

1. Avoidance - Avoidance
2. Approach - Avoidance
3. Approach - Approach
4. Double approach - Avoidance

రహీమ్‌కు డ్రాయింగ్ పోటీలలో పాల్గొనాలని ఉంది. అలానే పాటల పోటీలో కూడా పాల్గొనాలని ఉంది. కాని రెండు పోటీలు ఒకేసారి నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంలో అతను ఎదుర్కొనే సంఘర్షణ

1. పరిహార - పరిహార
2. ఉపగమ - పరిహార
3. ఉపగమ - ఉపగమ
4. ద్విఉపగమ - పరిహార

23. Expand ‘CLA’

‘CLA’ ని విస్తరించుము

1. Continuous Learning Activity
2. Collaborative Learning Activity
3. Comprehensive learning Activity
4. Computer Aided Learning Approach

24. ‘Free and Compulsory Child Education Act’ came in force from this day

‘ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం’ అమలులోకి వచ్చిన తేది

1. 31.03.2010
2. 01.01.2009
3. 01.04.2009
4. 01.04.2010

25. Correct statement regarding Right to Information Act

1. Chapters-6, Sections-31
2. Chapters-2, Sections-6
3. Chapters-11, Sections-18
4. Chapters-5, Sections-14

సమాచార హక్కు చట్టం 2005 గూర్చి సరైనది

1. అధ్యాయాలు-6, సెక్షన్లు-31
2. అధ్యాయాలు-2, సెక్షన్లు-6
3. అధ్యాయాలు-11, సెక్షన్లు-18
4. అధ్యాయాలు-5, సెక్షన్లు-14

26. The First National Educational Policy in Independent India

స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి జాతీయ విద్యా విధానం

1. NPE-1968
2. NPE-1986
3. NPE-1998
4. NEP-2020

27. One of the following is not related to Mental Disability

1. Down's Syndrome
2. Phenyl Ketonuria
3. Cretinism
4. Axinuria

క్రింది వానిలో మానసిక వైకల్యంనకు సంబంధించనిది

1. డౌన్స్ సిండ్రోమ్
2. ఫినైల్ కెటోన్యూరియా
3. క్రెటినిజం
4. ఆక్సాన్యూరియా

28. The value of '1PB'

'1PB' విలువ

1. 1024 GB
2. 1024 MB
3. 1024 TB
4. 1024 ZB

29. The characteristic of a computer among the following

a) Speed

b) Accuracy

c) Memory

d) Resource sharing

క్రింది వానిలో కంప్యూటర్ లక్షణం

a) వేగం

b) కచ్ఛితత్వం

c) జ్ఞాపకశక్తి

d) వనరులను పంచుకోవడం

1. a, b
2. a, b, c
3. a, b, c, d
4. b, c, d

30. The organization supporting to the programme being implemented in Andhra Pradesh with the aim of 'Training for school leaders to improve management and administration'

1. IIT Madras
2. IIT Ahmadabad
3. World bank
4. NCERT

'Training for school leaders to improve management and administration' అనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న కార్యక్రమానికి సహకారమందిస్తున్న సంస్థ

1. IIT మద్రాస్
2. IIT అహ్మదాబాద్
3. ప్రపంచ బ్యాంక్
4. NCERT

31. త్యాగరాజు భక్తి భరితములైన పెక్కుకీర్తనలనే కాక ప్రహ్లాద భక్త విజయము, నౌకావిజయము అను రెండు యక్షగానములను కూడా రచించెను. మొదటి దానిలో భక్తవరేణ్యుడైన ప్రహ్లాదుని అపూర్వభక్తియు, రెండవదానిలో శ్రీకృష్ణుడు గోపాంగనలతో యమునానదిపై విహరించుటయు వర్ణింపబడినది. భాగవతము నందలి అనేక కథలకును వీనికిని గల తారతమ్యమే దృష్టాంతము.

పై గద్యం ఆధారంగా నౌకావిజయమందలి ఇతివృత్తం

1. మత్స్యావతార ఘట్టవర్ణన
2. శ్రీకృష్ణ, గోపాంగనల యమునానది విహారం
3. ప్రహ్లాదుని అపూర్వభక్తి
4. రామయాణమునందలి కథలు

32. గోదావరి నుండి మహానది వరకూ వ్యాపించిన దేశము కళింగదేశమని వ్యవహరింతురు. దీనికి పశ్చిమ సరిహద్దులు శబరి, తేలినదులు. తూర్పున బంగాళాఖాతము దీని యెల్ల. కళింగమునకు ఉత్తరదేశము ఉత్కళ లేక ఉత్తర కళింగము ఋషికుల్యనది ఆంధ్రదేశపుటుత్తర సరిహద్దుగా చెప్పియున్నాము. కళింగ దేశములో అత్యధిక భాగము ఆంధ్రుల నివాసస్థలముగా నున్నది.

పై గద్యమును అనుసరించి సత్యమును గుర్తించండి.

1. కళింగదేశానికి ఉత్తర సరిహద్దు బంగాళాఖాతం
2. కళింగదేశానికి తూర్పున సరిహద్దు తేలినది
3. కళింగదేశానికి దక్షిణ సరిహద్దు ఉత్కళము
4. ఆంధ్రదేశపు ఉత్తర సరిహద్దు ఋషికుల్యనది

33. పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టినేని బిగియఁబట్టవలయు
పట్టి విడుటకన్న బడిచచ్చుటయె మేలు
విశ్వదాభిరామ వినురవేమ!

పై పద్యంలో చెప్పిన అంశం

1. పట్టు విడుపులుండాలి
2. పట్టుపడితే విడువకూడదు
3. పట్టుపట్టిన వాళ్లు చనిపోతారు
4. పట్టు చీరలు ఖరీదైనవి

34. తముదామె వత్తు రర్థులు
క్రమ మెరిగిన దాతకడకు రమ్మన్నారా
కమలంబులున్న కొలనికి
భ్రమరంబుల నచ్యుతేంద్ర రఘునాథనృపా!

పై పద్యం ఆధారంగా కవి "అర్థి"ని వీరితో పోల్చాడు

1. కమలం
2. కొలను
3. భ్రమరం
4. అచ్యుతుడు

35. కింది వాటిలో ఏకపాద మకుటం గల శతకాలు

1. హితోక్తి శతకం, నగజా శతకం
2. కాళికాంబ సప్తశతి, ఆంధ్రపుత్ర శతకం
3. భక్తచింతామణి శతకం, గువ్వలచెన్న శతకం
4. ఆంధ్రనాయక శతకం, భాస్కర శతకం

36. 'ధర్మ బోధ' పాఠం దీని నుంచి గ్రహించబడింది.

1. శ్రీమదాంధ్ర మహాభారతం సభాపర్వం చతుర్థాశ్వాసం
2. శ్రీమదాంధ్ర మహాభారతం ఆదిపర్వం ద్వితీయాశ్వాసం
3. శ్రీమదాంధ్ర మహాభారతం ఆదిపర్వం చతుర్థాశ్వాసం
4. శ్రీమదాంధ్ర మహాభారతం సభాపర్వం తృతీయాశ్వాసం

37. కవులను వారి రచనలతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ. | వెన్నెల కంటి రాఘవయ్య | క. | ఋతువాణి |
| ఆ. | బి.వి. నరసింహారావు | ఖ. | అపరిచితులు |
| ఇ. | చిలుకూరి దేవపుత్ర | గ. | యానాదులు |
| ఈ. | రావూరి భరద్వాజ | ఘ. | చివరి మనుషులు |

1. అ-గ, ఆ-క, ఇ-ఘ, ఈ-ఖ
2. అ-గ, ఆ-క, ఇ-ఖ, ఈ-ఘ
3. అ-ఖ, ఆ-ఘ, ఇ-క, ఈ-గ
4. అ-ఘ, ఆ-గ, ఇ-క, ఈ-ఖ

38. గ్రామ పరిస్థితులను గూర్చి తెల్పడం ఈ పాఠం ఉద్దేశం

1. మాతృభూమి
2. ఏదేశమేగినా
3. జానపదుని జాబు
4. మేలుకొలుపు

39. అల్లన కాలవర్తకుఁడు నయ్యెడఁ గెంపును ముత్తియంబులున్
మెల్లనఁదూన్కి చూచుటకు మేలిమి త్రాసునఁబెట్టి తూఁచఁగా
ఝల్లని వ్రాలు ముత్తెముల చాడ్పునఁ దారలు, త్రాసు బిల్ల జా
బిల్లి యనంగ, మించె, మణి పేరిటి సూర్యుఁడు గ్రుంకుచుండఁగన్

పై పద్యంలో కవి వర్ణించింది

1. మధ్యాహ్న సమయం
2. అరుణోదయ సమయం
3. సూర్యోదయ సమయం
4. సూర్యాస్తమయ సమయం

40. ఇవి తొల్లిటి కథలు

1. పురాణాలు
2. ఇతిహాసాలు
3. కావ్యాలు
4. ప్రబంధాలు

41. కింది వాటిలో స్థలపురాణం ఇతివృత్తంగా గల పాఠం

1. నా యాత్ర
2. ధర్మనిర్ణయం
3. రంగస్థలం
4. ఏదేశమేగినా

42. చంచల అక్కడికి ఎందుకు <u>వెళ్ళి</u> ఉంటుందని <u>ఆలోచిస్తూ</u> చండీదత్తుడు శయనాగారానికి వెళ్ళి పడుకున్నాడు.

ఈ వాక్యంలో గీత గీసిన పదాలు వరుసగా

1. శత్రర్థకం, చేదర్థకం
2. క్త్వార్థకం, చేదర్థకం
3. క్త్వార్థకం, అప్యర్థకం
4. క్త్వార్థకం, శత్రర్థకం

43. కింది వాక్యాలలో నిశ్చయార్థకాలు

అ. నీవు పాఠం చదువు

ఆ. రేపు నేను వస్తాను

ఇ. భోజనం చేసే ముందు చేతులు కడుక్కో

ఈ. ఆగష్టు 15 మనకు స్వాతంత్ర్య దినోత్సవం

1. అ, ఇ
2. ఆ, ఈ
3. ఆ, ఇ
4. అ, ఈ

44. కింది వాటిలో సరైన ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి.

1. "నా ప్రాథమిక విద్య నాన్న దగ్గరే" అని అన్నాడు ఆశావాది.
2. "తన ప్రాథమిక విద్య నాన్న దగ్గరేనని అన్నాడు" ఆశావాది.
3. "నా ప్రాథమిక విద్య తన వద్దేనని" అన్నాడు ఆశావాది.
4. "తన ప్రాథమిక విద్య నాన్న దగ్గర కాదని" ఆశావాది అన్నాడు.

45. కింది పదాలకు అర్థాలను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ. | కిటి | క. | స్త్రీ |
| ఆ. | చాన | ఖ. | దీపం |
| ఇ. | విభవం | గ. | పంది |
| ఈ. | తిల్లిక | ఘ. | సంపద |

1. అ-ఘ, ఆ-క, ఇ-ఖ, ఈ-గ
2. అ-గ, ఆ-క, ఇ-ఘ, ఈ-ఖ
3. అ-గ, ఆ-ఘ, ఇ-ఖ, ఈ-క
4. అ-ఖ, ఆ-గ, ఇ-ఘ, ఈ-క

46. 'శాస్త్రం' పదానికి వికృతి

1. శ్రాద్ధం
2. చుట్టం
3. చట్టం
4. శస్త్రం

47. పర్యాయ పదాలను జతపరచండి

| | | | |
|---|---|---|---|
| అ. | డెందము | క. | తేరు, స్యందనం |
| ఆ. | ఉర్వి | ఖ. | పాపం, దురితం |
| ఇ. | అఘము | గ. | హృదయం, ఎద |
| ఈ. | రథము | ఘ. | భూమి, వసుధ |

1. అ-గ, ఆ-క, ఇ-ఘ, ఈ-ఖ
2. అ-ఘ, ఆ-గ, ఇ-క, ఈ-ఖ
3. అ-గ, ఆ-ఘ, ఇ-ఖ, ఈ-క
4. అ-ఖ, ఆ-క, ఇ-ఘ, ఈ-గ

48. “క్షేత్రం” పదానికి వ్యుత్పత్త్యర్థం

1. తనంతట ప్రవహించునది
2. దైవం వెలసిన ప్రాంతం
3. మరణంతో కూడినది
4. సుఖకరమైనది

49. “పని పాటు లేకుండా ఊరికే అటూ ఇటూ తిరిగే వ్యక్తి” అనే అర్థంలో వాడే జాతీయం

1. కరతలామలకం
2. కవలవారి తలనొప్పి
3. కాటికాపరి యేడ్పు
4. కాలుగాలిన పిల్లి

50. ‘ఎద’ పాఠం ఈ కథా సంకలనంలోనిది

1. కొండగాలి
2. కొత్తగాలి
3. పైరగాలి
4. అడివంటుకుంది

51. చూసిరమ్మంటే కాల్చివచ్చాడు - అన్నది

1. సామెత
2. జాతీయం
3. పొడుపుకథ
4. శబ్ద పల్లవం

52. "సంతానం" పదానికి నానార్థాలు

1. కులము, వంశము
2. బిడ్డ, కులము
3. వెదురు, వంశము
4. నురుగు, ఫేనము

53. 'హరి సిరిని విడిచి ఉండలేడు'. ఈ వాక్యంలో సిరి

1. తత్సమం
2. అన్యదేశం
3. తద్భవం
4. దేశ్యం

54. 'నిరంతరాన్వేషణ' పదంలోని సంధి

1. గుణసంధి
2. సవర్ణదీర్ఘసంధి
3. ఉకారసంధి
4. వృద్ధిసంధి

55. కింది వానిలో సరళాదేశ సంధికి సంబంధించి సరైనవి.

అ. ద్రుతప్రకృతికము అనగా ద్రుతము మొదట ఉన్న పదం

ఆ. ద్రుతప్రకృతికము మీది సరళాలకు పరుషములగు

ఇ. ఆదేశ సరళములకు ముందున్న ద్రుతానికి బిందుసంశ్లేషలు విభాషనగు

ఈ. నెగడెందమములు అనేది ద్రుతప్రకృతిక సంధి

1. అ, ఆ
2. ఆ, ఇ
3. ఇ, ఈ
4. అ, ఈ

56. "శ్రీకృష్ణదేవరాయలు కవులను పోషించాడు" ఈ వాక్యానికి కర్మణి వాక్యం

1. శ్రీకృష్ణదేవరాయలచే కవులు పోషింపబడ్డారు.
2. కవులచే శ్రీకృష్ణదేవరాయలు పోషింపబడ్డాడు
3. శ్రీకృష్ణదేవరాయలను కవులు పోషించారు.
4. శ్రీకృష్ణదేవరాయలు, కవులు పోషింపబడ్డారు.

57. 'తల్లిదండ్రులు' పదానికి సంబంధించి వ్యాకరణపరంగా సరైనవి.

అ. ఇది ద్వితీయా తత్పురుష సమాసం

ఆ. ఇది గసడదవాదేశ సంధి జరిగిన రూపం

ఇ. ఇది సరళాదేశసంధి జరిగిన రూపం

ఈ. ఇది ఉభయపద ప్రాధాన్యం గల సమాసానికి చెందినది.

1. అ, ఆ
2. ఆ, ఈ
3. ఇ, ఈ
4. అ, ఇ

58. ‘పూర్ణసిద్ధతతో రాసెడి పరీక్ష పరీక్ష’. ఈ వాక్యంలోని అలంకారం

1. ఛేకానుప్రాస
2. యమకం
3. వృత్త్యనుప్రాస
4. లాటానుప్రాస

59. ‘అతని మనస్సుని అహంకార జ్వాలలు దహించి వేస్తున్నాయి.’
ఈ వాక్యంలోని అలంకారం

1. ఉత్ప్రేక్షాలంకారం
2. రూపకాలంకారం
3. అతిశయోక్తి అలంకారం
4. ఉపమాలంకారం

60. శార్దూల వృత్తానికి సంబంధించిన సరైన వాక్యాలు

అ. ప్రాసయతి ఉంటుంది, ప్రాసయతి చెల్లుతుంది

ఆ. పద్యం మొత్తంలో ఎనిమిది తగణాలు ఉంటాయి

ఇ. పాదానికి ఆరు త్ర్యక్షరగణాలు ఉంటాయి.

ఈ. మొత్తం పద్యంలో నలభై ఆరు గురువులు ఉంటాయి.

1. అ, ఇ
2. ఆ, ఈ
3. ఇ, ఈ
4. ఆ, ఇ

61. The books on the table ___ to John.

Choose the correct option that fits the blank.

1. belongs
2. belong
3. belonging
4. is belonged

62. Her phone kept buzzing, which was a major distraction during the important meeting.

Identify the antonym of ‘distraction’ in the above context.

1. Confusion
2. Disturbance
3. Focus
4. Diversion

63. I need to buy ____ new car.

Choose the best option that fits the blank.

1. a
2. an
3. the
4. No article is used

64. Choose the sentence that uses a zero conditional.

1. If I were rich, I would travel the world.
2. If it rains, the ground gets wet.
3. If I had known, I would have helped you.
4. If she studies, she will pass the exam.

65. Identify the grammatically correct sentence from the following:

1. The company are launching a new product next month.
2. The company launching a new product next month.
3. The company were launching a new product next month.
4. The company is launching a new product next month.

66. Identify the grammatically correct sentence from the following:

1. I would of gone to the party if I had known about it.
2. I would have gone to the party if I had known about it.
3. I would have went to the party if I had known about it.
4. I would of went to the party if I had known about it.

67. They said, “Let us come in”.

Choose the indirect speech of the sentence.

1. They told that let them be allowed to come in.
2. They said that if they are allowed to come in.
3. They requested that they might be allowed to come in.
4. They requested me to let them come in.

68. In writing realistic dialogue, interruptions or overlapping speech should be handled in the following manner.

1. By writing complete sentences with no breaks
2. By showing interruptions with dashes or ellipses
3. By ignoring them to keep the conversation smooth
4. By using long pauses to indicate breaks

69. The following should be avoided in a professional report.

1. Use of technical jargon without explanations
2. Clear and concise language
3. Objective presentation of data
4. Logical organization of content

70. I decided to bite the bullet and tell my boss about the mistake.

Identify the meaning of the expression ‘bite the bullet’ in the above context.

1. To avoid a situation
2. To endure a difficult situation
3. To complain about a problem
4. To take a risk

71. One of the following is not an example of apologizing:

1. I’m sorry for being late.
2. I didn’t mean to hurt your feelings.
3. I’m sure everything will be fine.
4. I apologize for the inconvenience.

72. Identify the sentence that expresses disagreement:

1. I completely agree with you.
2. I don’t think that’s the right decision.
3. That’s a great idea!
4. You’re absolutely right.

73. “If it’s sunny tomorrow, we’ll go to the beach.”

The purpose of the linker ‘if’ in the above sentence is:

1. Causal
2. Concessive
3. Exemplifying
4. Conditional

74. Identify the sentence that indicates 'permission'.

1. You may leave early if you finish your work.
2. You should leave early if you finish your work.
3. You would leave early if you finish your work.
4. You could leave early if you finish your work.

75. The police interviewed several bystanders.

Identify the meaning of ‘bystander’ in the above context.

1. A person who is present at an event but not involved
2. A person who provides legal representation
3. A person who is actively participating
4. A person who takes care of others

76. In the sentence "The unexpected gift surprised her, and she was genuinely surprised by its thoughtfulness," the word 'surprised' functions as:

1. An adjective; a verb
2. A noun; an adjective
3. A verb; a noun
4. A verb; an adjective

77. In the sentence "We need to talk about the project, but let’s save the deep talk for later," the word 'talk' functions as:

1. A noun; a verb
2. A verb; a noun
3. An adjective; a verb
4. A verb; an adverb

78. She gets along with all her colleagues.

Identify the meaning of the phrasal verb ‘get along with’ in the above context.

1. To manage a problem
2. To admire or respect
3. To have a good relationship with
4. To deplete a supply

79. "He was <u>extremely angry due to</u> the flight delay."

Identify the meaning of the underlined part.

1. grateful for
2. conscious of
3. furious about
4. receptive to

80. "They feel <u>hopeless about</u> the election results."

Identify the meaning of the underlined part.

1. enthusiastic about
2. receptive to
3. associated with
4. pessimistic about

81. Once the project is complete, the company will launch its new product on the market

The above sentence is:

1. Complex sentence
2. Compound sentence
3. Simple sentence
4. Compound and complex sentence

82. Identify the word with the correct spelling.

1. Qeue
2. Que
3. Queue
4. Quieue

83. Identify the suffix that is categorized as "pre-stressed ":

1. -ary
2. -ic
3. -able
4. -ment

84. The gravitational pull of the Earth keeps us grounded.

Identify the synonym of ‘gravitational’ in the above context.

1. Magnetic
2. Attractive
3. Invisible
4. Strong

85. Identify the sentence in future perfect tense:

1. By next month, I will have completed the course.
2. I will be completing the course next month.
3. I completed the course last week.
4. I am completing the course now.

86. Identify the sentence that indicates an action happened just now:

1. They were finishing their meal when I arrived.
2. He will finish his meal soon.
3. I finished my meal yesterday.
4. She has just finished her meal.

87. Identify the correct sentence in passive voice.

1. She will be preparing the report.
2. Preparing the report, she will be.
3. The report will be prepared by her.
4. The report by her will be prepared.

88. Identify the sentence that indicates a fact:

1. Water boils at 100 degrees Celsius.
2. I will be boiling water for tea later.
3. He was boiling water for tea yesterday.
4. She is boiling water for tea now.

89. Read the following passage carefully.

Julia carefully painted each brushstroke on the canvas, blending colours to create a beautiful landscape. The quiet studio was filled with the soft sound of her brush gliding over the canvas.

Identify what Julia was doing in the studio.

1. Sculpting a statue
2. Painting a landscape
3. Playing a musical instrument
4. Writing a novel

90. Read the following passage carefully.

Julia carefully painted each brushstroke on the canvas, blending colours to create a beautiful landscape. The quiet studio was filled with the soft sound of her brush gliding over the canvas.

What description is used for the sound in the studio?

1. Loud and chaotic
2. Soft and soothing
3. Silent and still
4. Abrupt and harsh

91. The song that describes the rivers and the rich heritage of our State is

1. Vandematharam
2. Janaganamana
3. Ma Teluguthalli
4. Jayam Jayam Bharathamatha

మన రాష్ట్రంలోని నదులు, మన రాష్ట్ర సుసంపన్న వారసత్వం గురించి తెలియజేసే గీతం

1. వందేమాతరం
2. జనగణమణ
3. మా తెలుగుతల్లి
4. జయము జయము భరతమాత

92. The origins of Indian music are traced from the following Veda

1. Rig veda
2. Yajur veda
3. Sama veda
4. Atharvana veda

భారతీయ సంగీతము యొక్క మూలాలు ఈ వేదంలో ఉన్నాయి

1. ఋగ్వేదం
2. యజుర్వేదం
3. సామవేదం
4. అధర్వణవేదం

93. Practice followed during the Later Vedic Period are

1. No restriction on inter caste marriages
2. The garments were embroidered with gold
3. Three types of musical instruments like percussion, string and wind were used
4. Performing rituals like Aswamedha and Rajasuya to expand kingdoms

మలి వేద కాలంలో అనుసరించిన పద్ధతి

1. కులాంతర వివాహాలపై ఎటువంటి నిషేధం లేదు
2. దుస్తులను బంగారు దారంతో కుట్టడం
3. ధ్వని, తంత్రి, వాయు అనే మూడు రకాల సంగీత వాయిద్యాలు వాడేవారు
4. రాజ్యాన్ని విస్తరించడానికి అశ్వమేధ, రాజసూయ యాగాలు నిర్వహించడం

94. Dighanikaya is

1. the first of the five Nikaya in the Sutta Pitika of the Buddhist scripture
2. the second of the five Nikaya in the Sutta Pitika of the Buddhist scripture
3. a group that has many members
4. an Organization

దిగానికాయ అనేది

1. బౌద్ధ వాఙ్మయంలోని సుత్త పీఠికలో గల అయిదు నికాయలలో మొదటిది
2. బౌద్ధ వాఙ్మయంలోని సుత్త పీఠికలో గల అయిదు నికాయలలో రెండవది
3. అనేక మంది సభ్యులు ఉన్న ఒక సమూహం
4. ఒక సంస్థ

95. The Script used by Ashoka in his inscriptions was

1. Kharosthi
2. Brahmi
3. Indus
4. Gupta

అశోకుడు తన శాసనాల్లో ఉపయోగించిన లిపి

1. కరోష్ఠి
2. బ్రాహ్మి
3. సింధు
4. గుప్త

96. The percentage of water useful to our needs out of 71% of the Earth's surface water is

భూమి ఉపరితలం పైనున్న 71% నీటిలో మన అవసరాలకు ఉపయోగపడే నీటి శాతం

1. 1%
2. 2%
3. 10%
4. 5%

97. Sultan Raziya, the only woman ruler of Delhi Sultanate was the daughter of

1. Qutbuddin Aibak
2. Iltutmish
3. Alauddin Khilji
4. Jalaluddin Khilji

ఢిల్లీని పాలించిన ఏకైక మహిళా పాలకురాలైన సుల్తానా రజియా వీరి కుమార్తె

1. కుతుబుద్దీన్ ఐబక్
2. ఇల్‌టుట్ మిష్
3. అల్లావుద్దీన్ ఖిల్జీ
4. జలాలుద్దీన్ ఖిల్జీ

98. ‘Addapattu Sunkam’ means

1. Tax on forest products
2. Tax imposed upon a flock of sheep
3. Tax on artisans
4. Tax on houses

‘అడ్డపట్టు సుంకం’ అనగా

1. అటవీ ఉత్పత్తులపై విధించే పన్ను
2. గొర్రెల మందపై విధించే పన్ను
3. చేతివృత్తుల వారిపై విధించే పన్ను
4. గృహాలపై విధించే పన్ను

99. 'All are equal before God' advocated by

1. Santh Ravidas
2. Kabir
3. Mira bai
4. Shankara Deva

'దేవుని ఎదుట అందరూ సమానమే' అని బోధించిన వారు

1. సంత్ రవిదాస్
2. కబీర్
3. మీరాబాయి
4. శంకరదేవుడు

100. The Indian Draft Constitution was kept before the public to express their reactions for the period of

1. 3 months
2. 8 months
3. 10 months
4. 6 months

ముసాయిదా రాజ్యాంగం భావ వ్యక్తీకరణ కొరకు ప్రజల ముందు ఉంచబడిన సమయం

1. 3 నెలలు
2. 8 నెలలు
3. 10 నెలలు
4. 6 నెలలు

101. The Chief Justice of the High Court can hold his office until the completion of the age of

1. 65 years
2. 64 years
3. 62 years
4. 60 years

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ వయస్సు పూర్తయ్యే వరకు తన పదవిలో కొనసాగవచ్చు.

1. 65 సంవత్సరాలు
2. 64 సంవత్సరాలు
3. 62 సంవత్సరాలు
4. 60 సంవత్సరాలు

102. The Minimum age limit to drive motor vehicles is

1. 18 years
2. 25 years
3. 20 years
4. 21 years

మోటారు వాహనాలు నడపడానికి కనీస వయో పరిమితి

1. 18 సంవత్సరాలు
2. 25 సంవత్సరాలు
3. 20 సంవత్సరాలు
4. 21 సంవత్సరాలు

103. Suguna bought a new mobile phone worth about ₹25000 from a local shop. Week days later, the phone suddenly turned off and didn't work. Suguna asked the owner about it's replacement with a new one. But the owner refused. Then she has to complain in

1. Police station
2. District Consumer Dispute Resolution Forum
3. Civil Court
4. District Court

సుగుణ స్థానిక దుకాణం నుండి ₹25000 విలువైన కొత్త మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేసింది. వారం రోజుల తర్వాత ఫోన్ హఠాత్తుగా ఆగిపోయి, పని చేయలేదు. సుగుణ దుకాణదారుణ్ణి పాడైన ఫోన్‌కి బదులుగా క్రొత్త ఫోన్ ఇవ్వమంది. అందుకు ఆయన నిరాకరించాడు. అప్పుడు ఆమె వీరికి ఫిర్యాదు చేయవలెను.

1. పోలీస్ స్టేషన్
2. జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార వేదిక
3. సివిల్ కోర్టు
4. జిల్లా కోర్టు

104. The following method is most appropriate to check soil erosion on steep slopes.

1. Shelter belts
2. Mulching
3. Terrace farming
4. Rock dam

ఏటవాలు ప్రాంతాలలో నేలకోతను తగ్గించడానికి క్రింది వాటిలో సరియైన పద్ధతి

1. షెల్టర్ బెల్ట్స్
2. మల్చింగ్
3. టెర్రస్ సాగు
4. రాక్ డ్యామ్

105. The following practice will not conserve Liquified Petroleum Gas in your kitchen

1. Soaking the dal before cooking
2. Cooking food in a pressure cooker
3. Keeping the vegetables chopped before lighting the gas for cooking
4. Cooking food in an open pan kept on low flame

ఈ క్రింది విధానం మీ వంట గదిలోని లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌ను ఆదా చేయదు

1. పప్పును వండడానికి ముందు నానబెట్టాలి
2. ప్రెషర్ కుక్కర్‌లో ఆహారాన్ని వండడం
3. వంటకోసం గ్యాస్ వెలిగించే ముందు కూరగాయలను తరిగి ఉంచడం
4. తక్కువ మంట మీద మూత లేని పాత్రలో ఆహారాన్ని వండడం

106. In the following farming method the land is used for growing food and fodder crops and rearing livestock.

1. Shifting cultivation
2. Mixed farming
3. Commercial farming
4. Nomadic herding

ఈ వ్యవసాయ విధానంలో భూమిని ఆహార ఉత్పత్తికి, పశువుల మేత పండించడానికి, పశువుల పెంపకానికి ఉపయోగిస్తారు.

1. విస్థాపన వ్యవసాయం
2. మిశ్రమ వ్యవసాయం
3. వాణిజ్య వ్యవసాయం
4. సంచార పశువుల పెంపకం

107. Hindustan Aeronautics Limited industry belongs to this sector

1. Private sector industry
2. Public sector industry
3. Joint sector industry
4. Co-operative sector industry

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పరిశ్రమ ఈ రంగానికి చెందినది

1. ప్రయివేటు రంగ పరిశ్రమ
2. ప్రభుత్వరంగ పరిశ్రమ
3. ఉమ్మడిరంగ పరిశ్రమ
4. సహకారరంగ పరిశ్రమ

108. Identify the event that has a precise date from the list of historical events given below

1. The establishment of Mughal Rule in India
2. The establishment of British Rule in India
3. Assassination of Mahatma Gandhi
4. The date when Indians begin drinking tea.

క్రింద ఇవ్వబడిన చారిత్రక సంఘటనల జాబితా నుండి ఖచ్చితమైన తేదీని చెప్పగల సంఘటనను గుర్తించండి.

1. భారతదేశంలో మొఘల్ పాలన ప్రారంభం
2. భారతదేశంలో బ్రిటీష్ పాలన ప్రారంభం
3. మహాత్మాగాంధి హత్య
4. భారతీయులు టీ త్రాగడం ప్రారంభించిన తేదీ

109. Historians used the following important sources to write about the past 250 years of Indian history.

1. Official records of the British Administration
2. Official records of the Spanish Administration
3. Official records of the Duch Administration
4. Official records of the Church Administration

గత 250 సంవత్సరాల భారతదేశ చరిత్రను వ్రాయటానికి చరిత్రకారులు ఈ క్రింది ముఖ్యమైన ఆధారాలను ఉపయోగించారు

1. బ్రిటీష్ వారి పరిపాలనకు సంబంధించిన అధికారిక రికార్డులు
2. స్పానిష్ వారి పరిపాలనకు సంబంధించిన అధికారిక రికార్డులు
3. డచ్ వారి పరిపాలనకు సంబంధించిన అధికారిక రికార్డులు
4. చర్చి పరిపాలనకు సంబంధించిన అధికారిక రికార్డులు

110. "Knowledge of English would allow Indians to read some of the finest literature the world had produced. It would make them aware of the developments in Western Science and Philosophy", opined by

1. Lord William Bentick
2. Lord Dalhousie
3. Lord Rippon
4. Lord Macaulay

"భారతీయులకు యావత్ ప్రపంచపు అత్యుత్తమ సాహిత్యాన్ని చదవడానికి ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం అవసరం. అది వారికి పాశ్చాత్య దేశాల విజ్ఞాన, తత్వశాస్త్రాల పురోగతిని తెలుసుకునేలా చేస్తుందని" అభిప్రాయపడిన వారు

1. లార్డ్ విలియం బెంటింగ్
2. లార్డ్ డల్హౌసీ
3. లార్డ్ రిప్పన్
4. లార్డ్ మెకాలె

111. Identify the poetess who published a book 'Stri Purush Tulna', criticizing the social differences between men and women.

1. Sarojini Naidu
2. Mumtaz Ali
3. Tarabai Shinde
4. Rama bai Ranade

స్త్రీ, పురుషుల మధ్య సామాజిక వ్యత్యాసాలను విమర్శిస్తూ 'స్త్రీ పురుష తుల్నా' అనే పుస్తకాన్ని ప్రచురించిన రచయిత్రిని గుర్తించండి.

1. సరోజిని నాయుడు
2. ముంతాజ్ ఆలీ
3. తారాబాయి షిండే
4. రమాబాయి రనాడె

112. The Indian delegation to the United Nations between 1952 and 1962 was led by

1. H.J. Khandekar
2. Arcot Ramasamy Mudalior
3. C. Rajagopalachari
4. Krishna Menon

1952 మరియు 1962 మధ్యకాలంలో ఐక్యరాజ్యసమితి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించినది

1. H.J. ఖండేకర్
2. ఆర్కాట్ రామస్వామి ముదలియార్
3. C. రాజగోపాలాచారి
4. కృష్ణమీనన్

113. A 13 year old child is working in a Carpet Manufacturing factory. This situation violates the following Fundamental Right

1. Right to Equality
2. Right to Freedom
3. Right against Exploitation
4. Right to Freedom of Religion

13 సం॥ వయసున్న బాలుడు ఒక తివాచీల కర్మాగారంలో పని చేస్తున్నాడు. - ఈ సన్నివేశంలో ఉల్లంఘించబడిన ప్రాథమిక హక్కు

1. సమానత్వపు హక్కు
2. స్వాతంత్రపు హక్కు
3. పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు

114. Harassing a woman to bring more dowry, comes under

1. Social law
2. Criminal law
3. Civil law
4. Economic law

అధిక కట్నం కొరకు మహిళలను హింసించడం అనేది

1. సామాజిక చట్టం
2. నేర చట్టం
3. పౌర చట్టం
4. ఆర్థిక చట్టం

115. The percentage of tribal groups in rural areas living below the poverty line in India

భారతదేశంలో దారిద్ర్య రేఖకు దిగువున నివసిస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని గిరిజన సమూహాల శాతం

1. 30%
2. 45%
3. 50%
4. 60%

116. 15th century poet and weaver, also belonged to the Bhakti tradition attacked those who attempted to define individuals on the basis of their religious and caste identities.

1. Kabir
2. Sant Ravidas
3. Guru Nanak
4. Namdev

15వ శతాబ్దం నాటి భక్తిసాంప్రదాయానికి చెందిన కవి, నేత కార్మికుడు అయిన ఇతను వ్యక్తులకు కులమతాల ఆధారంగా గుర్తించేవారిని ఎదిరించాడు.

1. కబీర్
2. సంత్ రవిదాస్
3. గురు నానక్
4. నామ్‌దేవ్

117. The Indian Constitution recognizes the right to water, health, education etc. as being a part of this right.

1. Right to Freedom
2. Right against Exploitation
3. Right to Property
4. Right to Life

భారత రాజ్యాంగం నీరు, ఆరోగ్యం, విద్య మొదలైన వాటిని ఈ హక్కులో భాగంగా గుర్తించింది.

1. స్వేచ్ఛా హక్కు
2. పీడనాన్ని నిరోధించే హక్కు
3. ఆస్థి హక్కు
4. జీవించే హక్కు

118. The newer, younger deposits of the flood plains in the northern plains are called

1. Bhangar
2. Khadar
3. Bhabar
4. Terai

ఉత్తర మైదానాలలోని నవీన, తరుణ వరద మైదాన నిక్షేపాలను ఇలా పిలుస్తారు.

1. భంగర్
2. ఖాదర్
3. బాబర్
4. టెరాయి

119. The ‘LOO’ is a striking feature of this season.

1. The Hot weather
2. The Cold weather
3. The Extreme cold weather
4. The Cyclone weather

‘లూ’ అనేది ~~ఈ~~ కాలం యొక్క గమనించదగిన లక్షణం

1. వేడి వాతావరణం
2. శీతల వాతావరణం
3. అతిశీతల వాతావరణం
4. తుఫాను వాతావరణం

120. Birth rate means

1. The number of live births per thousand persons in a year
2. The number of live births per thousand persons in 10 years
3. The number of births per thousand persons in a year
4. The number of births per thousand persons in 10 years

జనన రేటు అనగా

1. ఒక సం॥లో ప్రతి వెయ్యిమంది వ్యక్తులకు కలిగిన సజీవ జననాల సంఖ్య
2. 10 సం॥లలో ప్రతీ వెయ్యిమంది వ్యక్తులకు కలిగిన సజీవ జననాల సంఖ్య
3. ఒక సం॥లో ప్రతీ వెయ్యిమంది వ్యక్తులకు కలిగిన జననాల సంఖ్య
4. 10 సం॥లలో ప్రతీ వెయ్యిమంది వ్యక్తులకు కలిగిన జననాల సంఖ్య

121. The major issue that the Maasai community faced due to historical changes in their territory was

1. Scarcity of clean water
2. Loss of grazing lands
3. Lack of educational facilities
4. Shortage of medical facilities

మసాయి సమూహం వారి భూభాగంలో చారిత్రక మార్పుల కారణంగా ఎదుర్కొన్న ప్రధాన సమస్య

1. స్వచ్ఛమైన నీటి కొరత
2. మేత భూములను కోల్పోవడం
3. విద్యాసౌకర్యాల కొరత
4. వైద్య సదుపాయాల కొరత

122. According to the Model Code of Conduct for election campaign, political parties can not

1. Appeal to the voters in the name of caste or religion
2. Distribute manifestos to the public
3. Use television advertisements
4. Conduct door to door campaign

ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రవర్తనా నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు దీనిని చేయరాదు

1. కులము, మతము పేరుతో ఓట్లు వేయమని అభ్యర్థించడం
2. ప్రజలకు ఎన్నికల మానిఫెస్టోను పంపిణీ చేయడం
3. టెలివిజన్ ప్రకటనలను ఉపయోగించడం
4. ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయడం

123. The aim of the following programme is to create self-employment opportunities for educated unemployed youth in rural areas and small towns.

1. Prime Minister Rozgar Yozana
2. Rural Employment Generation Programme
3. Swarna Jayanthi Gram Swarozgar Yozana
4. Pradhan Manthri Gramodaya Yozana

గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలోని అక్షరాస్యులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం

1. ప్రధానమంత్రి రోజ్‌గారి యోజన
2. గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం
3. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన
4. ప్రధానమంత్రి గ్రామోదయ యోజన

124. The price that is announced by the government for crops before the sowing season is called

1. Minimum Support Price
2. Issue Price
3. Market Price
4. Fair Price

ప్రతి సంవత్సరం నాట్లు వేయడానికి ముందు ప్రభుత్వం పంటలకు ప్రకటించే ధర

1. కనీస మద్దతు ధర
2. జారీ ధర
3. మార్కెట్ ధర
4. సరసమైన ధర

125. Land, labour and capital are known as

1. Consumption goods
2. Intermediate goods
3. Final goods
4. Factors of production

భూమి, శ్రమ, పెట్టుబడులను ఈవిధంగా పిలుస్తారు.

1. వినియోగ వస్తువులు
2. మధ్యతరహా వస్తువులు
3. అంతిమ వస్తువులు
4. ఉత్పత్తి కారకాలు

126. Coastal Places were of immense significance for colonial powers because

1. Possibility of building ports
2. for inland trade routes
3. to establish mountain settlements
4. for agricultural development

వలస పాలకులు తీరప్రాంత ప్రదేశాలకు ప్రాముఖ్యత నివ్వడానికి కారణం

1. రేవులు నిర్మించే అవకాశం ఉండడం
2. అంతర్గత వాణిజ్య మార్గాల కొరకు
3. పర్వత ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేయడం
4. వ్యవసాయం అభివృద్ధి చేయడం కొరకు

127. Alakananda and Bhagirathi join at

1. Vishnuprayag
2. Rudraprayag
3. Devaprayag
4. Haridwar

అలకనంద, భగీరథి కలిసే ప్రదేశం

1. విష్ణుప్రయాగ
2. రుద్రప్రయాగ
3. దేవప్రయాగ
4. హరిద్వార్

128. One of the ill effects of globalization in India is

1. Closure of small units
2. Greater opportunities for companies
3. Administrative tasks done cheaply
4. Large Indian Companies spread worldwide

భారతదేశంలో ప్రపంచీకరణ యొక్క దుష్ప్రభావాలలో ఒకటి

1. చిన్న ఉత్పత్తి సంస్థలు మూతపడ్డాయి
2. కంపెనీలకు ఎక్కువ అవకాశాలు
3. పరిపాలనా పనులు చౌక అయ్యాయి
4. పెద్ద భారతీయ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయి

129. Cargill is the largest producer of the following product in India

1. Electronics
2. Clothes
3. Food items
4. Edible oil

కార్గిల్ భారతదేశంలోని కింది ఉత్పత్తులలో అతిపెద్ద ఉత్పత్తిదారు

1. విద్యుత్‌పరికరాలు
2. బట్టలు
3. ఆహారపదార్థాలు
4. వంటనూనె

130. One of the significant outcome of women working in various roles during world wars

1. Increased male participation in domestic duties
2. Women gained the right to vote
3. A decline in Industrial production
4. Reduced women's involvement in voluntary services

ప్రపంచ యుద్ధాల సమయంలో మహిళలు వివిధ రంగాలలో పని చేయడం యొక్క ముఖ్యమైన ఫలితాలలో ఒకటి

1. గృహవిధులలో పురుషుల భాగస్వామ్యం పెరిగింది.
2. మహిళలు ఓటుహక్కును పొందారు
3. పారిశ్రామిక ఉత్పత్తులు తగ్గిపోయాయి
4. స్వచ్ఛంద సేవల్లో మహిళల ప్రమేయం తగ్గింది.

131. The main agricultural impact of oil spills in the Niger Delta is

1. Increased crop yields
2. Destruction of crops and aquaculture
3. Improved soil fertility
4. No effect on agriculture

నైజర్ డెల్టాలో చమురు ఊటల వలన ప్రధానంగా వ్యవసాయంపై పడిన ప్రభావం

1. పంట దిగుబడి పెరగడం
2. పంటలు, చేపల పెంపకం నాశనం కావడం
3. భూసారం పెరగడం
4. వ్యవసాయం పై ఎలాంటి ప్రభావం లేకపోవడం

132. Identify the sentence related to Choudhry Rehmat Ali, a Punjabi Muslim student at Cambridge

1. The writer of 'Sare Jahan Se Achha Hindustan Hamara'
2. The person who coined the name Pakistan or Pak-stan
3. Leader of Muslim League.
4. In 1930, he delivered a presidential address to the Muslim League.

కేంబ్రిడ్జ్‌లోని పంజాబీ ముస్లిం విద్యార్థి అయిన చౌదరి రెహ్మత్ ఆలికి సంబంధించిన అంశాన్ని గుర్తించండి.

1. 'సారే జహాసే అచ్ఛా హిందుస్తాన్ హమారా' కవితా రచయిత
2. పాకిస్తాన్ లేదా పాక్‌స్తాన్ అన్న పేరును రూపొందించిన వ్యక్తి
3. ముస్లిం లీగు నాయకుడు
4. 1930లో ముస్లిం లీగుకు అధ్యక్షోపన్యాసం చేసాడు.

133. The members from the princely states were elected to the Indian Constituent Assembly through

1. Elected by the general public
2. appointed through consultations with the princely states
3. appointed by the British Government
4. Choosen by provincial elections

భారత రాజ్యాంగ సభకు స్వదేశీ సంస్థానాల నుండి సభ్యులు ~~ఈ~~విధంగా ఎన్నుకోబడ్డారు.

1. సాధారణ ప్రజలచే ఎన్నుకోబడ్డారు
2. స్వదేశీ సంస్థానాలతో చర్చల ద్వారా ఎంపిక చేసారు.
3. బ్రిటీష్ ప్రభుత్వంచే నియమించబడ్డారు.
4. ప్రాంతీయ ఎన్నికల ద్వారా ఎంపిక చేసారు

134. The Draft Constitution of India consisted of the following articles and schedules

1. 315 articles, 8 schedules
2. 340 articles, 10 schedules
3. 350 articles, 15 schedules
4. 354 articles, 12 schedules

భారత ముసాయిదా రాజ్యాంగం క్రింది అధికరణములను, షెడ్యూళ్ళను కలిగి ఉంది.

1. 315 అధికరణాలు, 8 షెడ్యూళ్లు
2. 340 అధికరణాలు, 10 షెడ్యూళ్లు
3. 350 అధికరణాలు, 15 షెడ్యూళ్లు
4. 354 అధికరణాలు, 12 షెడ్యూళ్లు

135. The election commission of India used this innovative method to overcome illiteracy in the first general elections

1. Conducting extensive literacy drives
2. Providing detailed written instructions
3. Using symbols from everyday life to represent political parties and candidates
4. Placing instruction boards at polling stations.

మొదటి సాధారణ ఎన్నికలలో నిరక్షరాస్యతను అధిగమించడానికి భారత ఎన్నికల సంఘం ఈ వినూత్న పద్ధతిని అనుసరించింది.

1. విస్తృతమైన అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించడం
2. వివరణాత్మక వ్రాత పూర్వక సూచనలను అందించడం
3. రాజకీయ పార్టీలు మరియు వారి అభ్యర్థులకు ప్రాతినిధ్యం వహించడానికి రోజు వారీ జీవితంలో ఉపయోగించే చిహ్నాలను ఉపయోగించడం
4. పోలింగ్ కేంద్రాల వద్ద సూచనల బోర్డులను పెట్టడం

136. "We have emerged from this war the most powerful nation in the world – the most powerful nation, perhaps, in all history". Stated by the following American President

1. George Washington
2. Barak Obama
3. Abraham Lincoln
4. Harry Truman

" యుద్ధం వలన మనం ప్రపంచంలోకెల్లా శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించాం. - చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తివంతమైన దేశం మరొకటి లేదు" అని పేర్కొన్న ఈ క్రింది అమెరికా అధ్యక్షుడు

1. జార్జ్ వాషింగ్టన్
2. బరక్ ఒబామా
3. అబ్రహాం లింకన్
4. హారీ ట్రూమన్

137. Panchsheel principles were formulated by

1. Mahatma Gandhi
2. B.R. Ambedkar
3. Jawaharlal Nehru
4. Sarojini Naidu

పంచశీల సూత్రాలను రూపొందించిన వారు

1. మహాత్మాగాంధీ
2. బి.ఆర్. అంబేద్కర్
3. జవహర్‌లాల్ నెహ్రూ
4. సరోజినీనాయుడు

138. "Everyone has the right to freedom of movement and residence within the borders of each state" mentioned in the following article of Human Rights

1. Article - 5
2. Article - 10
3. Article - 12
4. Article - 13

"దేశ సరిహద్దులకు లోబడి ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా సంచరించే హక్కు నివాసం ఏర్పరచుకొనే హక్కు ఉంటాయి" అని తెలియజేసే మానవ హక్కులలోని అధికరణం

1. అధికరణం - 5
2. అధికరణం - 10
3. అధికరణం - 12
4. అధికరణం - 13

139. "If sections 5, 6 and 10 related to placing boards that prohibit smoking in government offices and vehicles are violated, a fine of 100 rupees will be imposed. Will this be enforced? Predict the reasons". This topic falls under the following Academic Standard.

1. Conceptual Understanding
2. Reading, Understanding and Interpretation
3. Information Skills
4. Appreciation, Sensitivity

"ప్రభుత్వ సంస్థలలో, ప్రభుత్వ వాహనాలలో పొగత్రాగడం నిషిద్ధం అనే బోర్డులను ఉంచడానికి సంబంధించిన సెక్షన్‌లు 5,6,10లను ఉల్లంఘిస్తే వారికి 100 రుపాయలు జరిమానా విధించవచ్చు. ఇది అమలు జరుగుతుందా? కారణాలు ఊహించండి" అనేది ఈ విద్యా ప్రమాణం క్రిందికి వస్తుంది.

1. విషయావగాహన
2. చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం
3. సమాచార నైపుణ్యాలు
4. ప్రశంశ, సున్నితత్వం

140. The following document focused on 'assessment for learning' rather than 'assess the learning'

'అభ్యసనను మాపనం చేయడం' కాకుండా "అభ్యసన కోసం మాపనం చేయడం" పై దృష్టి పెట్టినది

1. NCF-2005
2. RTE-2009
3. NEP-2020
4. APSCF-2011

141. Direct experience of saving money in the bank and withdrawing it from the bank is an example of

1. Project method
2. Lecture method
3. Field activity method
4. Playway method

బ్యాంకులో డబ్బు నిల్వ చేయడం, అవసరమైనపుడు తిరిగి పొందడం అనేది ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఈ పద్ధతికి ఉదాహరణ

1. ప్రకల్పనా పద్ధతి
2. ఉపన్యాస పద్ధతి
3. క్షేత్ర కృత్య పద్ధతి
4. క్రీడా పద్ధతి

142. A method used by the teacher to briefly recapitulate the important points of the lesson is

1. Lecture method
2. Story telling method
3. Role play
4. Resource method

ఉపాధ్యాయుడు పాఠ్యాంశంలోని ముఖ్యమైన అంశాలను తిరిగి మరొక్కసారి క్లుప్తంగా వివరించడానికి ఉపయోగించే పద్ధతి

1. ఉపన్యాస పద్ధతి
2. కథా పద్ధతి
3. పాత్ర పోషణ
4. వనరుల పద్ధతి

143. If the distance between two places is 20 km, and the scale on the map is 1 cm = 20 km, but the distance shown on the map is only one centimeter. This is an example in the Projection Method known as

1. Tracing maps
2. Completing perimeter maps
3. Drawing a map from memory
4. The role of students in map construction

రెండు ప్రాంతాల మధ్య దూరం 20 కి.మీ అయినట్లయితే, పటానికి తీసుకున్న స్కేలు 1 సెం.మీ =20 కి.మీ అయితే పటంలో చూపే దూరం మాత్రం ఒక సెంటీమీటరే. ఇది ప్రక్షేపణ పద్ధతిలో దీనికి ఉదాహరణ

1. పటాలను ట్రేస్ తీయడం
2. ఆవరణ రేఖ పటాలను పూరించడం
3. స్మృతి నుంచి దేశ పటాన్ని గీయడం
4. పట నిర్మాణంలో విద్యార్థుల పాత్ర

144. The ability to understand the latitudes and longitudes on which crops are located when looking at a map related to crop distribution

1. Drawing maps
2. Identifying the purpose of maps
3. Reading maps
4. Defining symbols on maps

పంటల విస్తరణకు సంబంధించిన పటాలను చూసినపుడు అవి ఏఏ అక్షాంశ, రేఖాంశాల మీద ఉన్నాయి అని అర్థం చేసుకునే సామర్థ్యం

1. భూ పటాలను గీయడం
2. భూపట ఉద్దేశ్యాలను గుర్తించడం
3. భూపటాలను చదవడం
4. భూ పటాలలో ఉన్న గుర్తులను నిర్వచించడం

145. New Delhi is located at $28.6139^0$ North latitude and $77.2090^0$ East longitude. This is an example of the following geographical feature.

1. Place
2. Region
3. Identifying location on the Globe
4. Movement

న్యూఢిల్లీ 28.6139° ఉత్తర అక్షాంశం, 77.2090° తూర్పు రేఖాంశం మీద నెలకొని ఉంది. ఇది ఈ క్రింది భౌగోళిక లక్షణానికి ఉదాహరణ

1. స్థలం
2. ప్రాంతం
3. భూగోళంపై స్థానాన్ని గుర్తించడం
4. గమనం

146. Education has been included in the Concurrent List through this Constitutional Amendment

1. 46th
2. 45th
3. 42nd
4. 44th

ఈ రాజ్యాంగ సవరణ ద్వారా విద్య ఉమ్మడి జాబితాలో చేర్చబడింది.

1. 46వ
2. 45వ
3. 42వ
4. 44వ

147. ‘Students learning about the frauds that can occur due to excessive use of the internet and making decisions accordingly’ fall under the following Learning Objective.

1. Evaluating
2. Analyzing
3. Understanding
4. Applying

‘ఇంటర్‌నెట్‌ను విపరీతంగా వాడడం వల్ల ఎదురయ్యే మోసాల గురించి విద్యార్థులు తెలుసుకొని, నిర్ణయం తీసుకోవడం’ అనేది ఈ అభ్యసనా లక్ష్యానికి చెందినది.

1. మూల్యాంకనం చేయుట
2. విశ్లేషించుట
3. అవగాహన చేసుకొనుట
4. అనువర్తించుట

148. “How do we achieve development based on different types of markets, pricing and five year plans?”. This question indicates the following value.

1. Moral value
2. Cultural value
3. Vocational value
4. Utilitarian value

“వివిధ రకాల మార్కెట్లు, ధర నిర్ణయం, పంచవర్ష ప్రణాళికలను ఆధారం చేసుకొని మనం అభివృద్ధి ఎలా సాధించాలి?” ఈ ప్రశ్న క్రింది విలువను సూచిస్తుంది.

1. నైతిక విలువ
2. సాంస్కృతిక విలువ
3. వృత్తి విలువ
4. ఉపయోగితా విలువ

149. "Educational Objectives are Educational Values" defined by

1. Cunningham
2. Canegari
3. J.S. Brubecher
4. John Dewey

"విద్యా లక్ష్యాలే విద్యా విలువలు"గా పేర్కొన్న వారు

1. కన్నింగ్ హోమ్
2. కానేగారి
3. జె.ఎస్. బ్రుబేకర్
4. జాన్ డ్యూయీ

150. "What qualities do you like in social reformers like Ambedkar, Jyoti Rao phule, Periyar? Why?". This question belongs to this Academic Standard.

1. Conceptual Understanding
2. Appreciation, Sensitivity
3. Read and Comment
4. Information Skill

"అంబేద్కర్, జ్యోతిరావు పూలే, పెరియార్ లాంటి సంఘ సంస్కర్తలలో మీకు నచ్చిన గుణాలు ఏవి? ఎందుకు?" ఈ ప్రశ్న ఈ విద్యా ప్రమాణానికి చెందినది.

1. విషయావగాహన
2. ప్రశంశ, సున్నితత్వం
3. చదివి, వ్యాఖ్యానించడం
4. సమాచార నైపుణ్యం